క్లుప్తంగా

పరీక్ష సామగ్రి పంపిణీ

వీరబల్లి (రాయచోటి టౌన్): మండల పరిధిలోని ఓదివీడు గ్రామంలోని యర్రంరాజుగారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన ఓదివీడు యువసేన ఆధ్వర్యంలో యువకులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కావాల్సిన ప్యాడ్లు, పెన్నులు, స్కేల్, పెన్సిళ్లను అందజేశారు.

ఎన్నికల ప్రచారంలో నేతలు

రాయచోటి అర్బన్ : జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నేతలు బేపారి మహమ్మద్‌ఖాన్, సాదిక్‌అలీ, ఆసిఫ్‌అలీఖాన్, పల్లా రమేష్‌లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 29, 30, 31 వార్డులలో వారు వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించుకుని రాయచోటిని అభివృద్ధి పథంలో పయనింపచేద్దామంటూ కోరారు. 4వ వార్డులో కౌన్సిలర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

సబ్ స్టేషన్ పనుల ప్రారంభం

వీరబల్లి (రాయచోటి టౌన్) : మండల పరిధిలోని తాటికుంటపల్లె సమీపంలోని షికారుపాలెం వద్ద సబ్ స్టేషన్ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ గ్రామానికి రూ.3.3 కోట్ల నిధులతో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు.

అభినందనలు

రాజంపేట : విజ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలని ఏఐటీఎస్ ఈడీ చొప్పా అభిషేక్‌రెడ్డి అన్నారు. గురువారం ఏఐటీఎస్‌లో తన చాంబర్‌లో ఉత్తమ పాఠకులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవి ఎందరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. ప్రతి రోజు గంటపాటు సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించడం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ, చొప్పా ఎల్లారెడ్డిలు పాల్గొన్నారు. ఉత్తమ గ్రంథాలయ పాఠకులుగా నిలిచిన ఉపాధ్యాయులు డా.రంగనాయకులు, విద్యార్థి చంద్రశేఖర్‌లను అభిషేక్‌రెడ్డి అభినందించారు.

మెరుగైన సేవలందించండి

ఓబులవారిపల్లె : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొర్లకుంట సచివాలయంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయంలో ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా పనిచేయాలని సూచించారు. అనంతరం పంచాయతీలోని సమస్యలపై చర్చించారు.

పాడి పరిశ్రమను పెంచాలి

వీరబల్లి (రాయచోటి టౌన్) : పాడి పరిశ్రమను పెంచాలని పుత్తావాండ్లపల్లె సర్పంచ్ స్నేహారెడ్డి, జిల్లా పశు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. అనంతరం క్రాప్ రీలీ నిర్వహించి పోష్టికంగా నిలిచిన మూడు లేగదూడలను ఎంపిక చేసి వాటికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి గుణశేఖర్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ మాలకొండయ్యలు పాల్గొన్నారు.

జ్వర పీడితులకు పరీక్షలు

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామంలో గురువారం డాక్టర్ తౌసిఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. గ్రామంలో జ్వరాలు అధికంగా ఉండటంతో మెడికల్ క్యాంపును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జ్వరాలు ఉన్న వారి రక్తపూతలు సేకరించి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు చెప్పారు. మురికినీరు ఉన్నచోట పినాయిల్ చల్లించినట్లు వారు తెలిపారు.

క్రీడాకారులు హాకీలో రాణించాలి

రాయచోటి అర్బన్ : హాకీ క్రీడాకారులు మెరుగ్గా రాణించాలని ఇండియన్ బ్యాంక్ హాకీ జట్టు గోల్ కీపర్ రసూల్ సాహెబ్, దిశ సీఐ చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని రాజు హైస్కూల్ మైదానంలో 40 మంది హాకీ క్రీడాకారులకు దాతలు నాగరాజురెడ్డి, శేఖర్‌రెడ్డి, వినోద్‌రెడ్డిల ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన వివిధ రకాల క్రీడా సామగ్రిని అందజేశారు.

సన్మానం

పుల్లంపేట : ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి అంగన్‌వాడీ అధికారులు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటనారాయణ, ఆర్‌ఐ నవీన్ కుమార్, సుదర్శన్‌రెడ్డి, సోమశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

నేడు తిరునాల

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె గ్రామ ఇలవేల్పు దేవుడైన చింతోళ్లమాలి పెద్దయ్యస్వామి తిరునాల శనివారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రతి అడుగు పేదల సంక్షేమం కోసమే

- రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చారిత్రాత్మకం
- ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన గడికోట



పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు

చిన్నమండెం : రాష్ట్రంలో 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండలంలోని 341 మందికి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నామన్నారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు, ఆ స్థలాలపై సర్వహక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న పట్టాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని చుక్కల భూములు, ఫ్రీ ల్యాండ్ పట్టాలు, ఇనాం భూముల సమస్యలను జగన్ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని దిగువగొట్టివీడు భూముల సమస్యలను పరిష్కరించామన్నారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల మంజూరులో కానీ, అసైన్‌మెంట్ పట్టాలు, ఇతర భూములకు చట్టభద్రత కల్పించే పత్రాల మంజూరులో లబ్ధిదారుల దగ్గర అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోకూడదని ఆయన హెచ్చరించారు.

ఇంటింటికీ సంక్షేమ లబ్ధి

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి అందిందన్నారు. ఈ ప్రభుత్వంలో మంచి జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కొనియాడారు. కరోనా సమయాలలో ప్రజలకు తోడుగా నిలిచామన్నారు. ప్రతిపక్షాలు కరోనా సమయంలో ఎక్కడున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జగన్‌ను మరోసారి సీఎంను చేసేందుకు ప్రజలు ఆశీర్వదించాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు ఏజాస్ అలీఖాన్, శ్యామ్ చంద్ర, రమేష్, వెంకటప్పనాయుడు, గంగులయ్య, గౌస్‌సాబ్, రమణ, శ్రీరాములు, స్వామి, రెడ్డప్ప, సర్పంచులు నజీర్‌అహ్మద్, దామోదర్, అఫ్రోజ్, లక్ష్మీరెడ్డి, ముసల్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, లోకేశ్వరరెడ్డి, కళ్ల రమణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబురెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, ఖదీర్, బుర్హాన్‌ఖాన్, ప్రతాప్‌రెడ్డి, రామాంజులురెడ్డి, మురళీ, జేసీపీ శేఖర్, సజాద్, యహియాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు మహర్దశ

జగన్ పాలనలో ఆలయాల నిర్మాణాలకు మహర్దశ కల్గిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి రూరల్ మండలంలోని బొట్లచెరువులో రూ. 90 లక్షలతో చౌడేశ్వరి ఆలయ నిర్మాణపు పనుల ప్రారంభ పూజలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శిలాఫలక ఆవిష్కరణలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి స్థానిక ప్రజలు, తొగటవీర క్షత్రియులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, స్థానిక నాయకులు శంకర్ రెడ్డి, కౌన్సిలర్ కసిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఖాదర్ వల్లి, రమణారెడ్డి, శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి, బాబు, రెడ్డప్ప రెడ్డి, హరి, బొజ్జా వాసుదేవరెడ్డి, పోలిశెట్టి రమణయ్య, వాసు, రామన్న, తొగట వీరక్షత్రియులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

గ్రామ స్వరాజ్యం దిశగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లె గ్రామ సచివాలయ నూతన భవనాన్ని దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు ప్రభుత్వ సేవలందిస్తున్నారన్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు.

గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషి

రాయచోటి : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మండలంలోని కాటిమాయకుంట గ్రామ సచివాలయ నూతన భవన ప్రారంభ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రామాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం కాటిమాయకుంట హరిజనవాడ ప్రజలతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మమేకమయ్యారు. వారి సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదుగా రామాలయం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.

కార్పెంటర్‌ల సంక్షేమం కోసం కృషి

రాయచోటి అర్బన్ : కార్పెంటర్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రవి థియేటర్ సమీపంలో జరిగిన కార్పెంటర్ల సమావేశంలో ఆయన మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషాతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు ప్రత్యేక కాలనీని ఏర్పాటు చేయించాలంటూ కార్పెంటర్లు శ్రీకాంత్‌రెడ్డిని కోరారు. ఇందుకు శ్రీకాంత్‌రెడ్డి స్పందిస్తూ రానున్న రోజుల్లో నూతన హౌసింగ్ కాలనీని ఏర్పాటు చేసి అందులో ప్రత్యేక బ్లాక్‌గా కార్పెంటర్ల కాలనీని ఏర్పాటు చేయిస్తామంటూ హామీఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నేతలు బేపారి మహమ్మద్‌ఖాన్, ఆసిఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, కార్పెంటర్ల సంఘం నేతలు జిలాన్, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్

- పుల్లంపేట, ఓబులవారిపల్లె లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ
- పాల్గొన్న విప్ కొరముట్ల శ్రీనివాసులు, నాయకులు



పుల్లంపేట: ఇంటి పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : మహిళలు జగనన్నను మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సభా భవణం నందు జగనన్న కాలనీ ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ పత్రలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి హాజరయ్యారు. కొరముట్ల మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని అన్నారు. లక్షలాది మంది మహిళలను ఇంటి స్థలాలు ఇవ్వడమే కాక ఇంటి నిర్మాణానికి సహకరించి వారిని లక్షాధికారులను చేశారన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, సీనియర్ నాయకులు ఓజీ శ్రీనివాసులరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, ఇబ్రహీం, కృష్ణయ్య, గంగురాజు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల కోసం నవరత్నాలు పేరుతో అక్కా చెల్లెమ్మలకు రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షలకు పైగా పేదలకు జగనన్న కాలనీల ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి అందజేశారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో పుల్లంపేట ఎంపీడీఓ కార్యాలయంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమానికి కొరముట్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్ రెడ్డి, వై.మల్లికార్జున రెడ్డి, ఆలం చెంగయ్య, తహసీల్దార్ వెంకటనారాయణ, ఆర్‌ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు జగనన్నకు అండగా నిలవాలి

వీరబల్లి (రాయచోటి టౌన్) : మహిళలు జగనన్నకు అండగా నిలవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగనన్న తన అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలవాలని వారిని ఉన్నతంగా ఎదిగేలా చేయాలని వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ. 1,15,71,000లు అలాగే వైఎస్సార్ సున్నా వడ్డీ రూ.66,41,081లు నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి, బీసీ నాయకుడు మోడం నాగభూషణం, వైఎస్సార్ సీపీ నాయకులు వీఆర్‌రెడ్డి, న్యాయవాది పవన్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ఎంపీపీలు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రాయచోటి టౌన్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని అందుకు స్వయం కృషి చాలా అవసరమని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి శశికళ అన్నారు. గురువారం ముందస్తు జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ టైలరింగ్ సెంటర్‌లో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్న ట్రైనర్ మౌనికను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గంగ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన అనంతపురం గంగమ్మ జాతర మహోత్సవం ఈనెల 11, 12వ తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ రెడ్డయ్య, ఈఓ రవీంద్రరాజులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆలయానికి వచ్చే రోడ్డు మార్గాలకు ఇరువైపులా కంపచెట్లు తొలగించడం, రోడ్లపై ఏర్పడిన గుంతలను అటు ఆర్‌అండ్‌బీ అధికారులతోపాటు పంచాయతీ అధికారులు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. మరోపక్క ఆలయ ప్రాంగణంలో చెత్త చెదారం తోపాటు రాళ్లను జేసీబీ సహాయంతో తొలగించి చదును చేస్తున్నారు. జాతర ఆవరణలో పాడుపడ్డ సత్రాలకు మరమ్మత్తులు చేస్తున్నారు. జాతర సమీపిస్తుండటంతో భక్తుల తాకిడి రోజురోజుకు అధికంగా ఉండటంతో భారీకేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. తాగు నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు.



రెడ్డయ్యను సన్మానిస్తున్న దృశ్యం

సత్కారం

అనంతపురం గంగమ్మ దేవస్థానానికి చైర్మన్‌గా నియమితులైన మురికినాటి రెడ్డయ్యను లక్కిరెడ్డిపల్లి మండల బలిజ సంఘం ప్రతినిధులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బలిజ సంఘం ప్రతినిధులు కడియాల వెంకట ప్రసాద్, కె.వెంకటేశ్వర్లు, ఎం.రెడ్డన్న, రవి, శంకర్ ప్రసాద్, భాస్కర్, విశ్వనాథ్, కె.ఆంజనేయులు, జి.వెంకటకృష్ణ, సి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి దోహదం చేస్తానని రెడ్డయ్య తెలిపారు.

త్రేతేశ్వరుని ఉత్సవం.. పరమ పవిత్రం

రాజంపేట రూరల్ : ప్రముఖ శైవ క్షేత్రం అత్తిరాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్సవాలలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు, ఆలయ కమిటీ చేశారు.

అన్ని శాఖల అధికారులు అత్తిరాలలోనే..

అత్తిరాల బ్రహ్మోత్సవాలలో భాగంగా అన్ని శాఖల అధికారులు అత్తిరాలలోనే మకాం వేయనున్నారు. ఆర్‌డీఓ మోహన్‌రావు వివిధ శాఖల అధికారులతో ఉత్సవాలపై డీఎస్పీ వీఎన్‌కే చైతన్య పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. వైద్యాధికారులు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. లక్షలాదిగా వచ్చే భక్తజనానికి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతలు అన్నదాన, చలివేంద్రాల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

సిద్దవటం : మండలంలోని పలు శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. నిత్యపూజ స్వామి కోనలో శుక్రవారం ఉదయం స్వామి వారికి విశేష పూజలు చేయనున్నారు. రాత్రి 12:05 నిమిషాలకు లింగోద్భవ కాలం, రుద్రాభిషేకం వంటి పూజలుంటాయని ఆలయ చైర్మన్ కొండారెడ్డి తెలిపారు.

ముస్తాబైన శివాలయాలు

సంబేపల్లె : మండల పరిధిలోని పలు శివాలయాలు ముస్తాబయ్యాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రధానంగా మోటకట్ల వెంకటశివసాయి ఆలయంతోపాటు మండలంలోని ఇతర శివాలయాలు విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు.

దివ్యాంగులకు ఉపకరణాలు

రాజంపేట : నియోజకవర్గంలోని దివ్యాంగులకు జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్దన్, సమ్మిళిత విద్య ఉపాధ్యాయుల సహకారంతో ఉపకరణాల పంపిణీ చేపట్టారు. గురువారం మన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో 220 మందికి విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ ట్రై సైకిల్, వీల్‌చైర్, ట్రై సైకిల్స్, రోలేటర్స్, వినికిడి యంత్రాలు, చంక కర్రలు వంటి ఉపకరణాలను అందజేశారు. ఉభయ జిల్లాల దివ్యాంగ సంక్షేమ ఉప సంచాలకులు కృష్ణ కిషోర్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత మిరియాల సురేఖల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ప్రయాణీకులకు సౌకర్యాల కల్పనే లక్ష్యం

రామాపురం : ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.18లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించిన ఆర్‌టీసీ బస్‌షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రయాణీకులు, ప్రజల కోరిక మేరకు బస్‌షెల్టర్‌ను నిర్మించడం జరిగిందన్నారు. మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్‌షెల్టర్ నిర్మాణంపై ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేశారు.

అలసత్వం వహిస్తే ఉపేక్షించం

రాజంపేట రూరల్: విధి నిర్వహణలో అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని విద్యుత్‌శాఖ ఎస్ఈ రమణ హెచ్చరించారు. డివిజనల్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో గురువారం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల అధికారులతో ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పనులు పూర్తయిన వెంటనే వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయాలని ఆదేశించారు. వర్క్ ఆర్డర్లను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయకపోతే సంబంధిత అధికారుల వ్యక్తిగత అకౌంట్‌ల నుంచి వర్క్ ఆర్డర్ల మొత్తాన్ని రికవరీ చేస్తామని హెచ్చరించారు. అటువంటి వారిపై చట్టపరంగా ఆస్తుల దుర్వినియోగం కింద కేసుల నమోదు చేయవలసి ఉంటుందన్నారు. విద్యుత్‌ను ఆదా చేయాలని కోరారు.

• నేడు మహిళా దినోత్సవం

మహిళకు

నాడు.. అల్లంతదూరం | నేడు.. అందలం



మహిళలు ఇంటికే పరిమితమయ్యే రోజులకు కాలం చెల్లాయి.
ప్రభుత్వ ఉద్యోగాలే కాదు.. ప్రజా ప్రతినిధులుగా ప్రజా సేవలో నడిచే రోజులొచ్చాయి.
గత టీడీపీ ప్రభుత్వంమహిళాభ్యున్నతికి మంగళం పాడితే..
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అగ్రభాగం ఇచ్చి అందలం ఎక్కించింది. ముందడుగు వేస్తున్నారు.

ఓబులవారిపల్లె : మహిళలు ఇంటికే పరిమితమయ్యే రోజులకు ఎప్పుడో కాలం చెల్లాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలే కాదు.. ప్రజా ప్రతినిధులుగా ప్రజా సేవలోనూ ముందుంటున్నారు. ఇక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అగ్రభాగం ఇవ్వడంతో మరింత ఉత్సాహంగా రాణిస్తున్నారు.

ఎంపీపీలుగా..

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మూడు మండలాలకు ఎంపీపీలుగా మహిళలే ఉండడం విశేషం. ఓబులవారిపల్లె మండల ఎంపీపీగా చీర్ల నాగమ్మ, రైల్వేకోడూరు ఎంపీపీగా సింగనమల భవాని, పెనగలూరు ఎంపీపీగా కొండూరు సౌందర్యలు మండలాధిపతులుగా ఉన్నారు. అలానే చిట్వేలికి చెవ్వు పుష్పలత, రైల్వేకోడూరుకు రత్నమ్మ, పుల్లంపేట మండలానికి దార్ల గీతాదేవిలు జెడ్పీటీసీలుగా వ్యవహరిస్తున్నారు.

సగభాగానికి మించి..

పుల్లంపేట మండలంలో ముగ్గురు సర్పంచ్‌లు, ముగ్గురు ఎంపీటీసీలు, చిట్వేలి మండలంలో 12 మంది సర్పంచ్‌లు, 07 మంది ఎంపీటీసీలు, రైల్వేకోడూరులో 9 మంది సర్పంచ్‌లు, 11 మంది ఎంపీటీసీలు, ఓబులవారిపల్లెలో 8 మంది సర్పంచ్‌లు, 8 మంది ఎంపీటీసీలు, పెనగలూరులో 10 మంది సర్పంచ్‌లు, ఆరుగురు ఎంపీటీసీలుగా ఉన్నారు. మొత్తంగా 5 మండలాల్లో 42 మంది మహిళా సర్పంచ్‌లుగా సేవలందిస్తున్నారు.

మహిళలకు వైఎస్సార్‌సీపీ అందించిన లబ్ధి..

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
అమ్మ ఒడి	31,337	122.17
వసతి దీవెన	14,602	17.30
విద్యా దీవెన	16,377	43.85
వైఎస్సార్ ఆసరా	31,077	86.20
వైఎస్సార్ సున్నావడ్డీ	44,756	23.07
ఇంటి పట్టాలు	7,234	

రాజంపేట నియోజకవర్గం..

రాజంపేట : మహిళలు ఇంటికే పరిమితమయ్యే రోజులకు ఎప్పుడో కాలం చెల్లాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలే కాదు.. ప్రజాప్రతినిధులుగా ప్రజా సేవలోనూ ముందుంటున్నారు. ఇక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అగ్రభాగం ఇవ్వడంతో మరింత ఉత్సాహంగా రాణిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంలో ఆరు మండలాలతో ఒక మున్సిపాలిటీ ఉంది. మున్సిపల్ కౌన్సిల్‌లో పురుషులతో సమానంగా మహిళల సంఖ్య ఉంది. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడంలో వారి సహకారంతో ఎంతో కీలకం.

మండల ప్రజాప్రతినిధులుగా..

రాజంపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మూడు మండలాల్లో ఎంపీపీలుగా మహిళలే ఉండడం విశేషం. సిద్దవటం ఎంపీపీగా జ్యోతి వెంకటమ్మ, ఒంటిమిట్ట ఎంపీపీగా ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, సుండుపల్లె ఎంపీపీ మూడే రాజమ్మలు ఉండగా, నందలూరు మండలం జెడ్పీటీసీగా గడికోట ఉషారాణి, రాజంపేట జెడ్పీటీసీ దాసరి ప్రశాంతిలలు ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

సగభాగానికి మించి..

సిద్ధవటం మండలంలో ఆరుగురు సర్పంచులు, ఏడుగురు మహిళా ఎంపీటీసీలు, ఒంటిమిట్ట మండలంలో ఆరుగురు సర్పంచులు, ఐదుగురు ఎంపీటీసీలు, నందలూరు మండలంలో ఏడుగురు ఎంపీటీసీలుగా, ఐదుగురు సర్పంచ్‌లుగా, వీరబల్లి మండలంలో ఇద్దరు మహిళలు సర్పంచ్‌లుగా, నలుగురు మహిళలు ఎంపీటీసీలుగా, సుండుపల్లె మండలంలో పది మంది ఎంపీటీసీలు, ఏడుగురు మహిళలు సర్పంచులు, రాజంపేట మండలంలో 13 మంది సర్పంచులు, 8 మంది ఎంపీటీసీలు మహిళలే ఉంటూ గ్రామ స్వరాజ్యం పలుపంచుకుంటున్నారు.

మహిళలకు వైఎస్సార్‌సీపీ అందించిన లబ్ధి..

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
అమ్మ ఒడి	35659	141.90
వసతి దీవెన	18308	21.55
విద్యా దీవెన	19991	54.04
వైఎస్సార్ చేయూత	15326	72.06
వైఎస్సార్ ఆసరా	38446	108.40
వైఎస్సార్ సున్నావడ్డీ	51581	25.70
ఇంటి పట్టాలు	23,900	

రాయచోటి నియోజకవర్గం..

రాయచోటి : మహిళలు ఇంటికే పరిమితమయ్యే రోజులకు ఎప్పుడో కాలం చెల్లాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలే కాదు.. ప్రజాప్రతినిధులుగా ప్రజా సేవలోనూ ముందుంటున్నారు. ఇక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అగ్రభాగం ఇవ్వడంతో మరింత ఉత్సాహంగా రాణిస్తున్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఆరు మండలాలతోపాటు ఒక మున్సిపాలిటీ ఉంది. మున్సిపల్ కౌన్సిల్‌లో 34 మంది కౌన్సిలర్‌లకు గాను 18 మంది కౌన్సిలర్‌లతోపాటు ఒకరు మహిళా కో-ఆప్షన్ సభ్యులుగా కొనసాగుతున్నారు.

మండల ప్రజాప్రతినిధులుగా..

రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఐదు మండలాల్లో ఎంపీపీలుగా మహిళలే ఉండడం విశేషం. సంబేపల్లె మండల ఎంపీపీగా నాగశ్రీలక్ష్మి, రామాపురం ఎంపీపీగా గడికోట విజయలక్ష్మి, చిన్నమండెం ఎంపీపీగా పి.సుధా మాధురి, గాలివీడు ఎంపీపీగా జల్లా పద్మావతమ్మ, రాయచోటి రూరల్ ఎంపీపీగా పల్లపు రాజమ్మలు మండలాధిపతులుగా ఉన్నారు. అలానే జెడ్పీటీసీ లక్కిరెడ్డిపల్లె జెడ్పీటీసీగా అంబాబత్తిన రమాదేవి, సంబేపల్లె జెడ్పీటీసీగా కవిత రమేష్‌రెడ్డి, చిన్నమండెం జెడ్పీటీసీగా మోడెం జయమ్మ, గాలివీడు జెడ్పీటీసీగా బానుబీ వ్యవహరిస్తూ జెడ్పీలో నియోజకవర్గం సమస్యలపై తమ గళం వినిపిస్తూ, అభివృద్ధికి సహకరిస్తున్నారు.

సగభాగానికి మించి..

సంబేపల్లె మండలంలో ఆరుగురు సర్పంచ్‌లు, ఏడుగురు ఎంపీటీసీలు, లక్కిరెడ్డిపల్లె మండలంలో తొమ్మిది మంది సర్పంచ్‌లు, ఐదుగురు ఎంపీటీసీలు, రామాపురం మండలంలో ఏడుగురు సర్పంచ్‌లు, ఏడుగురు ఎంపీటీసీలు, గాలివీడు మండలంలో ఎనిమిది మంది సర్పంచ్‌లు, ఏడుగురు ఎంపీటీసీలు, చిన్నమండెం మండలంలో తొమ్మిది మంది సర్పంచ్‌లు, ఐదుగురు ఎంపీటీసీలు, రాయచోటి రూరల్ మండలంలో ఏడుగురు సర్పంచ్‌లు, ఆరుగురు ఎంపీటీసీలు సగం కంటే ఎక్కువ సంఖ్యలో గ్రామ పంచాయతీల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

రాయచోటి టౌన్ : మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ శారద అన్నారు. గురువారం రాయచోటి మెప్మా కార్యాలయంలో ముందస్తు జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పాల్గొన్న జడ్జి మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలపై జరుగుతున్న నేరాలను నిర్మూలించేందుకు ఎన్నో రకాల చట్టాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిని అవగాహన చేసుకొని తమను తాము రక్షించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది ఎం.నాగేశ్వరావు, మెప్మా అధికారి అబ్బాస్ అలీఖాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి డాక్టర్ శారద

ఉత్సవాల్లో పాల్గొనండి

రామాపురం : మహాశివరాత్రిని పురస్కరించుకొని కంభరాయుని కొండపై భక్తుల కొంగుబంగారమై వెలసిన అఖిలాండేశ్వరి సమేత ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు జరపనున్నట్టు ఆలయ కమిటీ ప్రకటనలో పేర్కొంది. ఉదయం మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కామ రక్షాబంధనం, రిత్విక్ ప్రధాన కలశ నవగ్రహ ఆరాధన, ధ్వజారోహనం ఉత్సవమూర్తులకు, మూలమూర్తులకు లఘున్యాస పూర్వక రుద్రాభిషేకములతోపాటు విశేష అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వామి, అమ్మవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా చేయనున్నట్టు తెలిపారు.